ప్రజాశక్తి
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఆశాలపై ఉక్కుపాదం

ధర్నా చేస్తున్న ఆశాలు

- ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- ఎన్నారై హాస్పటల్ ఎదురు రోడ్డులో ఆశాల ధర్నా
- భారీగా హాజరైన ఆశాలు
- పోలీసు బలగాల మోహరింపు
- వందలాదిమంది ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు అరెస్టు - పలు స్టేషన్లు, కళ్యాణ మండపాలకు తరలింపు

నిరంకుశత్వంపై త్వరగా తిరుగుబాటు
సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి శ్రీనివాసరావు
మంగళగిరిలో అరెస్టు అయిన ఆందోళన కారులకు పరామర్శ

- గుంటూరు సిఐటియు నేత ధనలక్ష్మిని విడుదల చేయాలని పోలీసు స్టేషన్ ముందు సిఐటియు నాయకులు, ఆశాల ఆందోళన

ఎన్నారై హాస్పిటల్ ఎదురు రోడ్డుపై ధర్నా చేస్తున్న ఆశాలను, డి రమాదేవి, తదితరులను అరెస్టు చేస్తున్న పోలీసులు

మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో పల్నాడు జిల్లా ఆశా వర్కర్లు,నాయకులు శివకుమారి తదితరులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమానికి గురువారం పిలుపునిచ్చారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని పోలీసులు అడుగడుగునా అడ్డకున్నారు. బుధవారం రాత్రి నుండే నాయకులు, ఆశాల అరెస్టులు కొనసాగించారు. . దీంతో ఆశా వర్కర్లు, నాయకులు గురువారం ఉదయం వివిధ మార్గాల నుండి ఎన్నారై వై జంక్షన్‌కు చేరుకొని ఏపీఐఐసీసీ భవనముల గల కార్యాలయం దగ్గర ఆందోళన చేయడానికి ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు అడ్డు తగిలి వారిని రోడ్డుపై తరలించారు. దీంతో వందలాది మంది ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు ఎన్ఆర్ఐ హాస్పిటల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై ధర్నాకు దిగారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది పోలీసులు, పోలీసు ఉన్నతాధికారుల పోలీస్ వర్కర్లపై, సిఐటియు నాయకులు పై పోలీసులు బలగాల మోహరించి అక్రమంగా ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను అరెస్ట్ చేసి అనేక పోలీస్ స్టేషన్లకు, కళ్యాణ మండపాలకు తరలించారు. నాలుగు గంటల పాటు పోలీసులు, ఆశా వర్కర్లు తోపులాటలో జరిగాయి. మహిళా పోలీసు తక్కువగా ఉండటంతో పోలీసులు ఆలస్యం చేసి, వందలాది మందిని పోలీసులను రప్పించి ఒక్కసారిగా ఆశా విరుచుకుపడి దారుణంగా అరెస్ట్ చేశారు. కొంతమంది ఆశా వర్కర్లు పడిపోయినప్పటికీ పట్టించుకోకుండా పోలీస్ వ్యాన్ లోకి ఎక్కించారు. మగ పోలీసులు కూడా ఆశా వర్కర్లపై చేయి చేసుకొని అరెస్ట్ చేశారు. ఒకసారి గా పోలీసులు విరుచుకుపడి అక్రోమగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లపై పోలీసులు దాడి చేసి అక్రమంగా అరెస్ట్ చేయడానికి దారుణంగా ఖండించారు. ఆశా వర్కర్ల న్యాయమైన కోరికలను ప్రభుత్వం

2లో

గుంటూరులో ధనలక్ష్మిని విడుదల చేయాలని పోలీస్ స్టేషన్ వద్ద ఆశాల ఆందోళన

16న గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

సిపిఎం పల్నాడు జిల్లా విస్తృత సమావేశంలో వి కృష్ణయ్య

మాట్లాడుతున్న వి కృష్ణయ్య

4లో

రూ.6.10 లక్షల బయో ఉత్పత్తుల స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఏటుకూరు రోడ్డు, కమ్మశేషయ్య గ్రౌండ్‌లో అనుమతులు లేకుండా నిల్వ చేసిన బయో ఉత్పత్తులను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసు కున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో జిల్లా అధికారులు, వ్యవసాయాధికారితో కలిసి అనుమతి లేని బయోస్టిమ్‌లెంట్స్ నిల్వ చేసిన కేదార్ ఆగ్రోస్ ప్రైవేటు లిమిటెడ్ గోడౌన్‌లో తనిఖీ చేశారు. వ్యవసాయ శాఖ మంజూరు చేసిన జి2 అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ

తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు, సిబ్బంది

2లో

మిరప రైతుకు కష్టాల కన్నీళ్లు

- తీవ్ర వర్షాభావంతో ఎండుతున్న మిరప పంట
- భూగర్భ జలాలు అడుగంటి మొరాయించిన మోటర్లు
- మిరప పంటకు ఆశించిన నల్లి తామర



ప్రజాశక్తి - వినుకొండ

మిర్చికి మంచి ధర ఉండటంతో పల్నాడు జిల్లాలో రైతులు ఎక్కువమంది సాగు చేపట్టారు. గతేడాది ఆగష్టులో నాట్లు వేశారు. పల్నాడు జిల్లా వ్యాపితంగా 1,25వేల ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. నాగార్జునసాగర్ కాలువకు సాగునీరు విడుదల లేనప్పటికీ మిరప ధర అధికంగా ఉండటంతో రైతులు ఏదో ఒక మాసంలో వరుణుడు కరుణిస్తాడని ఆశతో మిరప నాట్లు వేసి మొక్కలను బతికించుకునేందుకు ట్యాంకర్లతో నీరు తీసుకొచ్చి రక్షిత తడులు అందించి మరి పంట సాగు చేశారు. గత రెండేళ్లగా మిర్చి పంటను నల్ల నల్లి తామర (త్రిప్స్) వైరస్ ఆశించి మిర్చి రైతును తీవ్రంగా నష్టపరిచి అప్పుల పాలు చేసింది. ఏడాది ఆగస్టు నుండి నవంబర్ మాసం చివరి వరకు నల్ల నల్లి తామర వైరస్ ఆశించకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ మిరప రైతును వర్షాభా పరిస్థితులు వెంటాడాయి. తీవ్ర వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. నవంబర్ మాసం చివరిలో కొంత తుపాను రావటం మిరప రైతును కొంత ఊరట లభించింది. మిరప మొదటి పూత వరకు వైరస్ ఆశించకపోవడంతో ఇక ఈ ఏడాది నల్ల నల్లి తామర లేదని రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఒక వైపు వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు రాక కాయ దశలో ఉన్న మిరప పైరు బెట్టకు వచ్చింది. ఎకరానికి రూ.70 వేల నుండి రూ. లక్ష వరకు పెట్టుబడులు పెట్టి పంట సాగుచేసిన మిరప రైతుకు పంట చేతికొస్తుందనే దశలో నీరు లేక ఒకవైపు, గత నెల నుండి నల్ల నల్లి తామర పురుగు ఆశించి మరోవైపు పూర్తిగా పంట దెబ్బతిని మిరప రైతు నష్టపోతున్నారు. జనవరి 10 నుండి నల్ల నల్లి తామర వైరస్ తో పాటు బొబ్బర తామర కూడా ఆశించి పంట నాశనం అవుతుంది. పిందె నుండి కాయ దశకు వచ్చే సమయంలో మిరప పంటకు వైరస్లు ఆశించడంతో రైతు కంట కన్నీళ్ళ మిగిలాయి. పల్నాడు జిల్లాలో వినుకొండ, చిలకలూరిపేట, మాచర్ల, సత్తెనపల్లి నియోజకవర్గాల్లోని తదితర

2లో

కొలకలూరు రచ్చబండ కార్యక్రమంలో ప్రజలకు అభివాదం చేస్తున్న షర్మిల

బిజెపికి అమ్ముడు పోయిన వైసిపి, టిడిపి

కాంగ్రెస్‌తోనే రాష్టానికి ప్రత్యేక హోదా

రచ్చబండలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

5లో

రూ.6.10 లక్షల బయో స్టిమ్‌లెంట్స్ స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

చేసినట్లు గుర్తించారు. రూ.6,10,380ల విలువ గల 350 లీటర్ల బయోస్టిమ్‌లెంట్స్ నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే విక్రయాలు నిలిపివేస్తూ నోటీసులు జారీ చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ కె.రమణకుమార్, సబ్ ఇన్‌స్పెక్టరు ఎం.రామ చంద్రయ్య, స్థానిక వ్యవసాయాధికారి బి.కిషోర్, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మిరప రైతుకు కష్టాల కన్నీళ్లు

(మొదటిపేజీ తరువాయి)

మండలాల్లో నల్లనల్లి తామర, బొబ్బర వైరస్ ఆశించి మిరప పంట పూర్తిగా దెబ్బ తినే పరిస్థితి నెలకొంది. మిర్చి ధర అధికంగా ఉండటంతో ఎకరానికి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే మిరప కనీసం పెట్టుబడిలో సగమైన రాక పోతుంది అనే ఆశతో రైతులు ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. పల్నాడు జిల్లాలో ఒక లక్ష 25 వేల ఎకరాల్లో రైతులు మిరప పంట సాగు చేస్తున్నారని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెన్నీ తెలిపారు. వర్షాభావంతో మిరప రైతు ఇబ్బందులు పడుతున్నారని, చిలకలూరిపేట ,వినుకొండ, నరసరావుపేట నియోజకవర్గం సుమారు ఒక 50వేల ఎకరాల్లో నల్ల నల్లి తామర ఆశించి పంట నష్టం జరుగుతుందని నివారణకు సస్యరక్షణ మెలుకువలు రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. మిరప సాగు మొదటి దశలో నల్ల నల్లి తామర వైరస్ ఆశించకపోవడంతో ఇక రానట్టేనని నిర్ధారించుకుంటే జనవరి మాసంలో వైరస్ పంటను ఆశించడం పట్ల నల్ల నల్లి తామర ఆలస్యంగా కూడా వస్తుందని తెలుసుకోవడం జరిగిందన్నారు. వినకొండ నియోజకవర్గంలో 23 వేల ఎకరాల్లో రైతులు మిర్చి సాగు చేస్తున్నారని హార్టికల్చర్ అధికారి నబీ రసూల్ తెలిపారు. అధికంగా బొల్లాపల్లి మండలంలో 12 వేల ఎకరాల్లో రైతులు మిరప సాగు చేస్తున్నారని, కేవలం బోర్లపై ఆధారపడి పంట సాగు చేయడం జరుగుతుంది అన్నారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు మొరాయించి నాలుగు రోజులకు ఒకసారి కూడా నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మండలంలోని రావులాపురం, మేళ్ల వాగు ,గండిగనుమల, రేమిడిచర్ల, సోలాయపాలెం, మేకల దీన్నే, బండ్లమోటు, బొల్లాపల్లి తదితర ప్రాంతాలతో పాటు వినుకొండ మండలం జాలలపాలెం, నరగాయపాలెం, బ్రాహ్మణపల్లి, తదితర గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని నూజెండ్ల శావల్యాపురం ఈపూరు మండలాల్లో కూడా మిరప పంటకు నల్లనల్లి తామర ప్రభావంతో పంటలు దెబ్బతిన్నట్లు వివరించారు. వర్షాభావంతో, వైరస్లతో తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలవుతున్న మిరప రైతులు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఆశాలపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించుకోకపోగా పోలీస్ బలగాలతో ఉద్యమాలను అనసాలని చూడడం దారుణమని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు అడగడం న్యాయమేనని అన్నారు. వెట్టి చాకిరి చేయించు కుంటున్న ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయ డం లేదని విమర్శించారు. సమస్య లను పరిష్కరించ కపోవ డంతో రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తు ందని విమర్శించారు. శాంతియు తంగా ఆందోళన చేస్తామని వచ్చిన ఆశా వర్కర్లను అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. ఆశా వర్కర్లు ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాగా అరెస్టు అయిన వారిలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమా దేవి, సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు బి ముత్యాలరావు, ఏం భాగ్యరాజు, ఎం రవి, సిఐటియు రాష్ట్ర నాయకులు ఏవి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు జె వి రాఘవులు, ఎస్ ఎస్ చేంగాయ్య, ఎం బాలాజీ, పల్నాడు జిల్లా ఆశా వర్కర్లు యూనియన్ కార్యదర్శి శివకుమారి ఉన్నారు.

నిరంకుశత్వంపై త్వరగా తిరుగుబాటు

సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వి శ్రీనివాసరావు

మంగళగిరిలో అరెస్టు అయిన ఆందోళన కారులకు పరామర్శ

ప్రజాశక్తి మంగళగిరి

నిరంకుశ రాజ్యాలపై తొందరగా తిరుగుబాటు వస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమానికి అనుమతి ఇవ్వకపోవ డంతో మంగళగిరి ఏపీఐఐసీసీ కార్యాలయం వద్ద ధర్నా చేద్దామని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అక్కడికి వెళుతున్న ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ కు, రూరల్ పోలీస్ స్టేషన్‌లకు, మంగళగిరి పట్టణంలోని సిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపానికి తరలించారు. వీరిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లను, కళ్యాణ మండపంలో ఉన్న ఆశా వర్కర్లను పరామర్శించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ధర్నాలు కూడా అవకాశం ఇవ్వకుండా ఇలా చేయడం వలన ఆశా వర్కర్లు రోడ్లపై బైఠాయించి నిరసన ధర్నాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ప్రభుత్వమే నిరంకుశంగా అణిచివేయాలని చూస్తుందని విమర్శించారు. నిరంకుశ రాజ్యాలపై ప్రజల్లో తిరుగుబాటు తొందరగా వస్తుందని అన్నారు. ప్రభుత్వం అసమర్థ త కారణం వలన ఆశా వర్కర్లు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మిని ప్రభుత్వం చర్చలకు పిలిచి బయటకు వచ్చిన తర్వాత అరెస్టు చేసి ఇంతవరకు ఎక్కడ పెట్టారో చెప్పకపోవడం దారుణమని అన్నారు. ఇలాంటి నిరంకుశ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఆశా వర్కర్లను న్యాయమైన సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం పార్టీ ఆశా వర్కర్ల ఆందోళనకు పూర్తి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని అన్నారు. ప్రభుత్వం పరిష్కరించకపోతే, ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు వస్తున్నాయన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడుతూ ఏదో ఒక చోట ఆందోళన చేసుకుంటే సరిపోయేదని అందుకు ప్రభుత్వం నిరాకరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో ఆశా వర్కర్లు ఆందోళన చేయడం మంచి పరిణామాలు అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. మహిళలను వేధించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించిన చరిత్ర లేదని అన్నారు. మహిళల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పి మహిళల పట్ల, వారి సమస్యల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను అరెస్ట్ చేయడం దారుణమైన అన్నారు. అరెస్ట్ అయిన వారిని పరామర్శించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ ఉన్నారు.

ధనలక్ష్మిని విడుదల చేయాలని పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు

విడుదల అయిన అనంతరం మాట్లాడుతున్న ధనలక్ష్మి

ఆశా వర్కర్ల సమస్యలపై ఎపి ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పిలుపు మేరకు గురువారం ఛలో విజయవాడకు తరలి వచ్చిన ఆశాలను నేషనల్ హైవే, మంగళగిరి, విజయవాడ పరిసరాల్లో అరెస్ట్ చేసి, గుంటూరులోని పోలీసు కళ్యాణ మండపంలో ఉంచారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం 7 గంటల వారిని వరకూ విడుదల చేయకపోవటంతో వారు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు వారిని విడుదల చేశారు. వివిధ జిల్లాలకు చెందిన సుమారు 150 మంది ఆశా వర్కర్లను ఇక్కడ ఉంచారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మిని బుధవారం రాత్రి నుండి గుంటూరు దిశ పోలీసు స్టేషన్‌లో ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న ఆశా వర్కర్లు గురువారం రాత్రి నగరంపాలెంలోని దిశ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు ధనలక్ష్మిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనరేట్‌లో చర్చల పేరుతో పిలిచి, చర్చల తర్వాత కమిషనర్ కార్యాలయంలో నుండి బయటకు వస్తున్నప్పుడు అదుపులోకి తీసుకొని అక్రమంగా స్టేషన్‌కు తరలించారన్నారు. ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో సాధారణ సెలవులు, మెటర్నిటీలు, మెడికల్ లీవులు అంగన్‌వాడీలకు ఇస్తున్న మాదిరిగానే అమలు చేస్తామని చెప్పారన్నారు. రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కు సంబందించి 62 ఏళ్ళకు పెంచే విషయంలో ప్రభుత్వానికి రాశామని, ప్రభుత్వం నుండి ఏది నిర్ణయిస్తే దానిని అమలు చేస్తామని చెప్పారన్నారు. హర్యానాలో రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.2 లక్షలు ఇస్తున్నారని, అదే విధంగా ఇక్కడ కూడా ఇవ్వాలని కోరామన్నారు. ఏఎన్‌ఎం, జిఎన్‌ఎం ట్రైనింగ్ అయిన వారికి వెయిటేజీ మార్కులు ఇవ్వాలని, చనిపోయిన ఆశాలకు రూ.10లక్షలు ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరామన్నారు. అయితే ఈ రెండు డిమాండ్లకు అంగీకరించలేదన్నారు. పలు డిమాండ్లపై ప్రభుత్వ హామీలను వివరించారు. ఇచ్చిన హామీలు వారం రోజుల్లో అమలు చేయకపోతే కలెక్టరేట్ల దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పలు పోలీస్ స్టేషన్‌లలో ఆశాలు, నాయకులు

ప్రజాశక్తి దుగ్గిరాల.

దుగ్గిరాల పోలీస్ స్టేషన్లో సుబ్బరావమ్మ, ఆశా వర్కర్లు

అరెస్టు చేసిన ఆశా వర్కర్లను బేషరతు గా విడుదల చేసి ఆశా వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావమ్మ ప్రభుత్వాన్ని కోరారు. చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 15 మంది ఆశా వర్కర్లను వడ్డేశ్వరం ఆఫీసు వద్ద పోలీసులు అదుపులో తీసుకొని గురువారం దుగ్గిరాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని 30 సంవత్సరాలు సర్వీస్ చేసిన అనంతరం వట్టి చేతులతో రిటైర్మెంట్ ఇస్తున్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని పని భారం తగ్గించాలని డిమాండ్లతో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున సమస్యలు పరిష్కరిస్తార నీ ఆశతో చాలాదూరం నుండి వస్తున్నారు. బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో పురుష పోలీసులు చేత అరెస్టు చేయించి ఆశాలను అవమానిస్తున్నారు. ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మిని చర్చలకు పిలిచి అరెస్టు చేశారు. ఆమె ఎక్కడున్నారో తెలియదు. మా సమస్యలు పరిష్కరించే అంతవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు . అరెస్టు అయిన వారిలో బి స్వరూప రాణి ఎం మహాలక్ష్మి శ్రీ గంగరత్నం ఎండి షరీఫ్ వేగం ఆర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు

ప్రజాశక్తి-తాడేపల్లి



తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో

తమ డిమాండ్ల సాధన కోసం చలో సిఎం క్యాంపు కార్యాలయానికి ఆశ కార్యకర్తలు పిలుపునిచ్చిన నేపథ్యంలో గురువారం సిఐటియు, ఆశ కార్యకర్తలను తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డిలను అరెస్టు చేసి తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం, కోమటికుంట గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలను బైపాస్‌రోడ్డులో అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించారు. తెల్లవారుజామున ఐదు గంటల నుంచే తాడేపల్లి మొత్తాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కనకదుర్గ వారధి, సిఎం ఇంటికెళ్లే అండర్ పాస్ వద్ద, మణిపాల్ ఆసుపత్రి, ఎన్‌టిఆర్ కట్ట, ప్రకాశం బ్యారేజీ, ఉండవల్లి సెంటర్లలో పెద్దఎత్తున పోలీసులు మొహరించారు. దొరికిన వారిని దొరికినట్లు అరెస్టు చేసి మంగళగిరి తదితర ప్రాంతాలకు తరలించారు. మంగళగిరిలో అరెస్టయిన వారిని సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డి.సామ్యేలు, ఎఐటియుసి నాయకులు టి.వెంకటయ్య, నాయకులు ఎ.శౌరిబర్తులం, ఎం.శ్రీనివాసరెడ్డి. బాబూరావు పరామర్శించారు. అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

ఆశావర్కర్ల అరెస్టులు అప్రజాస్వామికం : సిపియం

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర వ్యాపితంగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి విజయవాడలో ధర్నా కార్యక్రమానికి వెళుతున్న ఆశా కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిరచారు. ప్రభుత్వం నిర్బంద విధానాలు విడనాడాలని, వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. జిల్లా వ్యాపితంగా ఆశా కార్యకర్తలను, సి.ఐ.టి.యు నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారని, వారిని వెంటనే విడుదల చేయాలని లేనిచో ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఆశాలను అరెస్టు చేయడాన్ని ఒక ప్రకటనలో అమరావతి సిఐటియు నాయకులు బి సూరిబాబు ఖండించారు.

ఇసుక విక్రయాల్లో భారీ అక్రమాలు: ఎంపీ బాలశౌరి

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఇసుక విక్రయాల్లో భారీగా అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని మచిలీపట్నం ఎంపీ వి. బాలసౌరి ఆరోపించారు. గుంటూరు లోని తన కార్యాలయం లో గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. తమది పేదల ప్రభుత్వమని చెబుతూనే నిర్మాణ రంగాన్ని దెబ్బతీసి పెదలైన భవన నిర్మాణ కార్మికుల ఉపాధి వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా గండి కొట్టిందనిబాలసౌరి ఆరోపించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఇసుక మాఫియా పెట్రేగి పోతుందన్నారు. తమిళనాడు లో ఇసుక అక్రమాల పై ఈ డి దాడులు నిర్వహించి ఐదుగురు జిల్లా కలెక్టర్ లపై కేసులు నమోదు చేసిందని తెలిపారు. రాష్ట్రం లో కూడా ఇసుక మాఫియా పై కేంద్రం దష్టి సారించాలన్నారు. విలేకర్ల సమావేశంలో జనసెన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఏమ్మా..ఎక్కడి కెళుతున్నారు..'

ప్రజాశక్తి - తుళ్లూరు

గురువారం ఆశా వర్కర్ల ' చలో విజయవాడ' ..ఇంకో వైపు అసెంబ్లీ సమావేశాల ముగింపు దృష్ట్యా పోలీసులు రాజధానిలో తనిఖీలను ముమ్మరం చేశారు.బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలలో వెళుతున్న వారిని సైతం పోలీసులు తనిఖీలు చేశారు.మగ,మహిళా పోలీసులు బస్సుల్లోకి ప్రవేశించి 'ఎక్కడికి వెళుతున్నారు..ఎక్కడ పని చేస్తున్నారు. ఐడెంటిటీ కార్డు ఉందా..' అంటూ మహిళలను ఆరా తీశారు.ప్రధానంగా అమరావతి నుంచి రాజధాని గ్రామాల మీదుగా విజయవాడ వెళ్ళే బస్సు లపై పోలీసులు దష్టి సారించారు.చలో విజయవాడ కార్యక్రమానికి ఆశా వర్కర్లను ఆటోల్లో తీసుకువెళ్లవద్దని ఆటో డ్రైవర్లను పోలీసులు హెచ్చరించారు.

టిప్పరు ఢీ కొని భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వినుకొండ

టిప్పర్ ఢీ కొని భర్త మృతి చెందగా, భార్యకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని చీకటిగల పాలెం అడ్డరోడ్డు వద్ద గురువారం సాయంత్రం జరిగింది. బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన పుట్టి గంప నాగేశ్వరరావు (45) తన భార్య గాలమ్మ లు నూజెండ్ల మండలం చెరుకుంపాలెం గ్రామంలో బంధువుల అమ్మాయి మృతి చెందడంతో దహన సంస్కారాలకు ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరిగింది. అడ్డరోడ్డు వద్ద ఎదురుగా వేగంగా వస్తున్న ఇసుక టిప్పర్ ఢీ కొట్టడంతో నాగేశ్వరరావు టిప్పర్ టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య గాలమ్మకు తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా వినకొండ ఆసుపత్రికి తర లించి చికిత్స అం దించారు. సమాచారం తెలుసుకున్న వినుకొండ పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి



ప్రజాశక్తి-దాచేపల్లి

మండలంలోని పెదగారపాడు గ్రామంలో చిట్టినాడు సిమెంట్ ఫ్యాక్టరీలో కొత్తగా వేగం లోడింగ్ సెక్షన్ నిర్మిస్తుండగా వెల్డింగ్ పనులు చేసే నిమిత్తంలో బీహార్ కు చెందిన శివకుమార్ ఠాకూర్ 56 వ్యక్తి ప్రమాదవశాత్తు 4 అడుగుల ఎత్తు నుండి పడ పోయాడు.. ప్రాథమిక చికిత్స అనంతరం పిడుగురాళ్లలోని ప్రైవేట్ హాస్పటల్కి తర లించగా చికిత్స పొద్దుతూ మరణించాడు శ్రీ సురేంద్రబాబు ప్రమాదా స్థలమును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

వృత్తి విద్యా కోర్సులే భవిష్యత్తు ఉపాధి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న వత్తివిద్య కోర్సుల్లో భాగంగా ఫణిదం చేనేత సహకార సొసైటీని విద్యార్థులు సందర్శిం చారు ముప్పాళ్ళ మండలం మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తెనపల్లి పట్టణంలోని అచ్చంపేట రోడ్డు లో ఉన్న ఫణిదం చేనేత సహకార సొసైటీని గురువారం సందర్శించారు. టెక్స్టైల్స్ , టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న సుమారు వందమంది విద్యార్థులు వీవింగ్, డయింగ్ మరియు వార్పింగ్ మిషనరీస్ వాటి పనితీరు, వస్త్రం తయారు ప్రక్రియలో గల వివిధ ప్రక్రియలను ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు.ఫణిదం చేనేత సొసైటీ అధ్యక్షులుకె ఎస్ దుర్గారావు, నిపుణులు యంత్రముల పనితీరు , వస్త్రము తయారీలోని వివిధ రకాల డిజైన్లు ఎలా తయారు చేస్తు న్నారు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మద్యం అక్రమంగా తరలింపు

నిందితుడు అరెస్ట్

రూ 80 వేలు విలువ చేసే మద్యం సీసాలు స్వాధీనం

పట్టుబడిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో పోలీసులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలిస్తున్న పల్నాడు జిల్లా క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన షేక్ బెల్లంకొండ ఇమ్రాన్ ను అదుపులోకి తీసుకొని రూ 80 వేలు విలువచేసే మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట రైల్వే స్టేషన్లో సాధారణ తనిఖీలలో భాగంగా 1వ నెం. ప్లాట్ఫామ్ పై గస్తీ నిర్వహిస్తున్న సమయంలో సంచులతో అనుమానాస్పదంగా తిరుగు తున్న యువకుడ్ని తమదైన శైలిలో విచారించగా మద్యం సీసాలు సరఫరా చేస్తున్నట్లు ఒప్పుకున్నారన్నారు హుబ్లీ ఎక్స్ప్రెస్ లో అక్రమంగా తరలించారని పేర్కొన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల మధ్య రవాణా చేసిన కలిగి ఉన్న కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఆత్మీయులకు అండగా ఉంటా

ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గం లో ఎన్ని సంవత్స రాలుగా తన రాజకీయ జీవితంలో తనకు తోడుగా ఉండి అండగా నిలిచిన ఆత్మీయులు అందరకు అండగా ఉంటానని శాసన మండల సభ్యులు జంగా కష్ణమూర్తి అన్నారు. గురువారం పట్టణంలోని జానపాడు రోడ్డు లోని సత్యసాయి కళ్యాణమండపం వద్ద ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఎన్నికల ముందు మంచిగా వ్యవహరించి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత కనీస మర్యాద కూడా లేకుండా ఎన్నోసార్లు నన్ను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు గ్రామంలో సర్పంచ్ గా ఉన్నప్పటికీ కనీసం ఎటువంటి ఆహ్వానాలు కూడా లేకుండా సమాచారాలు లేకుండా అనే కార్యక్రమాలు నిర్వహించారని అనేక పర్యాయాలు అవమానం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను మాత్రమే కాకుండా నాకు అండగా తోడుగా ఉన్న ఆత్మీయులను సైతం అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నాకు ఎప్పుడూ అభి మానం ఉంటుందని,నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన తలవంచే ప్రసక్తే లేదని తెలి పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నంద్యాల ధనుంజయ రెడ్డి అత్తోటి నరసింహారావు జెడ్పిటిసి జంగా వెంకట్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని లూటీ చేసిన వైసిపి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేరిట ఒక చేత్తో ఇస్తూ మరో చేతితో వెనక్కు లాక్కుని పేద మధ్య తరగతి ప్రజలను వైసిపి మోసం చేయడమే కాకుండా అప్పుల పేరుతో పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేశారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు విమర్శించారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తావన లేక పోవడంతో బడ్జెట్ ను రాష్ట్ర ప్రజలు ఆమో దించలేకపోతున్నారన్నారు. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ నరసరావుపేటలో ఎమ్మెల్యే గోపిరెడ్డి హత్యా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

'విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి'

ప్రజాశక్తి-పెదకూరపాడు

విశ్వసనీ యత లేని ముఖ్యమంత్రి జగన్ నైజమని 60 నెలల పాల నలో ప్రజలకు అర్థమైందని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య దర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. మండలంలోని కన్నెగండ్ల గ్రామంలో గురువారం మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమం నిర్వహించారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న సుబ్బరాయ గుప్తా

బాలికల ఆత్మ రక్షణకు కరాటే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాలికల ఆత్మ రక్షణకు కరాటే ఒక ఆయుధమని బాలికలు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా అన్నారు. నరసరావుపేట పట్టణంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉజ్వల భారతి మహిళా శక్తి సేవా సంఘం ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత కరాటే శిక్షణ నిర్వహిస్తున్నారు. 150 మందికి పైగా కరాటే శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో కరాటే నేర్చుకుంటున్న బాలికలను ప్రోత్సహిస్తూ రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని స్కూల్ ప్రిన్సిపల్ ప్రమీల రాణి, కరాటే మాస్టర్ చైతన్య దీప్తి లకు అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బరాయ గుప్తా మాట్లా డుతూ మహిళలు అదనపు విద్యలో నేర్చుకునే మొదటి విద్య కరాటే అన్నారు. బాల బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,41,193
మిర్చి ఎగుమతి	: 1,35,466
మిర్చి నిల్వ	: 93,415

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 20,000
నెం.5	10,000 - 18,000
273	9,500 - 17,000
341	9,500 - 21,500
4884	9,000 -19,500
సూపర్ 10	12,000- 18,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 22,000
బడిగి	9,500 - 21,500
దేవనూరు డీలక్స్	9,000 - 20,500
తాలుకాయలు	5,000 - 12,000

దేవుని మాన్య భూములపై శ్రీ సిమెంట్స్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి

ఫ్యాక్టరీ గేటు ముందు గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి-కారంపూడి

మండలంలోని ఇనుపరాజు పల్లి గ్రామంలో సుమారు 50 సంవత్సరములు పైనే శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం నెలకొల్పారు. నాడు గ్రామస్తులందరూ స్వామివారికి ధూప, దీప, నైవేద్యముల కొరకు, ఆలయం బాగోగుల కొరకు ఏడు ఎకరముల భూమిని కేటాయించారు. ఆనాటి నుండి సదరు భూమిని వేలంపాట ద్వారా రైతులకు లీజుకు ఇచ్చి ఏటా వచ్చే కౌలు ద్వారా స్వామివారికి దూప, దీప, నైవేద్యములు, ఆలయ అర్చకులకు జీతభత్యాలు వగైరాలు చెల్లించేవారు. కానీ! ఇటీవల కాలంలో దేవుని మన్యం పరిసర ప్రాంతంలో శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పటం వలన, ఫ్యాక్టరీ యాజమాన్యం దేవుని మాన్య భూములు చుట్టుప్రక్కల గల భూములన్ని కొనుగోలు చేసి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చేపట్టారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనుల కొరకు నిత్యం లారీలు, ట్రాక్టర్లు, టిప్పర్లు అధిక లోడులతో రాకపోకలు చేయటం వలన దేవుని మన్యం భూమి సాగుకు పనికి రాకుండా, భూమి నిండా దుమ్ము దూళి ఏర్పడి బీడు భూమిగా మారింది. అంత మాత్రమే కాకుండా వాహనాలు నిత్యం దేవుని మన్యం భూమిలోనుండి రాకపోకలు చేయటం వలన దేవుడు మాన్యం మొత్తం రోడ్డు మార్గం లాగా ఏర్పడి భూమి మొత్తం నిరుపయోగంగా మారిపోయింది. అందువలన రైతులు ఫ్యాక్టరీ నిర్మాణాలు చేపట్టిన దగ్గర నుండి దేవుని మాన్యం భూమిని లీజుకు తీసుకోకపోవడం వలన స్వామివారికి ధూప, దీప, నైవేద్యములు పెట్టే పరిస్థితి లేకపోవటం వలన ఆలయ అర్చకులు కూడా ఆలయమును వదిలేసి వెళ్ళటం వలన ఆలయం పూర్తిగా మూతబడింది. గ్రామస్తులు అందరూ ఏకాభిప్రాయానికి వచ్చి ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని దేవుడు మాన్యమను కొనుగోలు చేయమని మొరపెట్టుకున్నా గాని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం ఉండటం వలన గ్రామస్తులు ఫ్యాక్టరీ గేటు ముందు నాలుగు సార్లు ధర్నా కార్యక్రమాలు కూడా చేపట్టారు. అయినా గాని ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ విధమైన హామీ ఇవ్వలేదు. గురువారం గ్రామస్తులందరూ ఫ్యాక్టరీ గేటు ముందు ధర్నా నిర్వహించి ఫ్యాక్టరీ యాజమాన్య దేవుడు మాన్యమును కొనుగోలు చేసి శ్రీ సీతా రామాం జనేయ స్వామి వారికి ధూప దీప నైవేద్యాలకు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-వినుకొండ

మక్కెన మహేష్ ఆధ్వర్యంలో హెల్త్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక రైలుపేట 1వ లైన్ లోని మక్కెన వెంకటసుబ్బయ్య రైస్ మిల్లు ప్రాంగణంలో గుండె పరీక్షకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరం మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు చేతుల మీదుగా ప్రారంభించారు.

మహారాజ శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నెం :10/2022

రాగి వెంకట రెడ్డి ... పిటిషనర్

వర్సెస్

గాయం నారాయణరెడ్డి మరియు వగైరాలు .... రెస్పాండెంట్స్

టు

55వ రెస్పాండెంట్

అయిన కూనం వెంకటేశ్వర రెడ్డి తండ్రి పేరిరెడ్డి, శ్రీ సాయి తులసి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు హైవే రోడ్డు, గుంటూరు సిటీ, గుంటూరు.

56వ రెస్పాండెంట్

అయిన వనకూరి శ్రీనివాసరెడ్డి తండ్రి వీరారెడ్డి, శ్రీ భువనేశ్వరి ట్రేడర్స్, గుంటూరు మిర్చి యార్డ్, గుంటూరు సిటీ,

57వ రెస్పాండెంట్

అయిన రోహిణి చిల్లీస్ ట్రేడింగ్ కంపెనీ, రిప్రజెంటెడ్ బై, ఓరుగంటి రవణమ్మ, భర్త ఈశ్వరరెడ్డి, పిన్నెల్లి గ్రామం, మాచవరం మండలం.

76వ రెస్పాండెంట్

అయిన నూతలపాటి అనిల్ కుమార్, తండ్రి మధుసూదనరావు, డోర్ నెం:19-13-102, ఎల్ఆర్ గండినగర్కాలనీ, నాలుగవ లైన్, సంగడిగుంట, గుంటూరు సిటీ, గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో మీరు 55,56,57,76వ రెస్పాండెంట్స్ అయి ఉన్నారు. కావున పై నెంబర్ కేసు తే: 23-02-2024దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు కేసు యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 23-02-2024దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలాముగా మీకు తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేదీ : 08-02-2024

వాయిదా తేదీ : 23-02-2024 ఇట్లు

ఎస్.ఎం.బాషా,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
పొదిలి/దర్శి, ప్రకాశం జిల్లా,
ఫోన్ నెం: 9949435269.

కెబి ప్రసాదు విరాళం హర్షణీయం

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీ సమీపంలో ఉన్న రూ.45 లక్షల విలువైన స్థలాన్ని పార్టీకి కె బి ప్రసాదు విరాళంగా ఇవ్వడం హర్షణీయం, ఆదర్శనీయమని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 3 సెంట్ల స్థలం, దానిలో నిర్మించిన గదిని సిపిఎంకు విరాళంగా ఆయన ఇచ్చారని చెప్పారు. బాబుప్రసాదు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సుపరిచితమైన వ్యక్తి అని అన్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలకు సారధ్యం వహించి పేద, బడుగు, బలహీన వర్గాలకు మూడున్నర దశాబ్దల పాటు సేవలు అందించినారని తెలిపారు. ప్రస్తుతం బాబుప్రసాదు తెనాలి ప్రాంతంలో సిపిఎం, సిఐటియు ప్రజా సం ఘాల ద్వారా తన సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం కోసం వచ్చిన బాబు ప్రసాదు, సాధారణ ఉద్యోగిగా పనిచేస్తూ కార్మిక చట్టాలపై అవగాహన పెంచుకుని సిపిఎం నేతగా, సిఐటియు నాయకుడిగా అతను చేసిన కృషి ఎందరికో మార్గదర్శ కమన్నారు. కార్మిక ఉద్యమాలు జరిగే క్రమంలో కార్మికులు తమ సమస్యలపై కూర్చొని మాట్లాడుకునేందుకు ఒక వేదిక అవసరమని భావించి ప్రావిడెంట్ ఫండ్ లోన్ తీసుకుని పిడబ్ల్యూడి కాలనీలో 1990లో 3 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేశారిన, దానిలో సొంత డబ్బులతో ఒక గదిని నిర్మించి సిఐటియు, సిపిఎం కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా ఈ కార్యాలయం ఇప్పటికి పనిచేస్తోందన్నారు. ఆయన ఉద్యమాల వారసులుగా పెరిగిన నాయకులు ఇప్పుడు ఈ కార్యాలయం ద్వారా ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పట్లో రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారమ్ చాల తక్కువ ఎత్తు ఉండేదని



విరాళం స్వీకరిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్

దానిని ఎత్తు పెంచేందుకు బాబుప్రసాదు సారధ్యంలో చాల పెద్ద ఉద్యమం జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. స్థానిక ఫ్యాక్టరీ యూనియన్ కార్యక్రమాలతో పాటు చుట్టు పక్కల ఉన్న అనేక పరిశ్రమలలో అక్కడ ఉన్న యూనియన్లకు ఆయన సలహాలు, సూచనలు అందించే వారని వివరించారు. బాబుప్రసాదు మాట్లాడుతూ బతుకు దెరువు కోసం ఈ ప్రాంతానికి వచ్చిన నేను ఇక్కడ సమస్యలపై, నా తోటి కార్మికుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు నిర్వహించానని, ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నట్లు చెప్పారు. పార్టీ కార్యాలయానికి స్థలాన్ని విరాళంగా ఇవ్వటం సాధారణ విషయంగా భావిస్తున్నానని, కార్మిక ఉద్యమాలతో పాటు మిగతా సమస్యలపై పోరాటం చేసేటప్పుడు ఈ ప్రాంతంలోని వారు చాల మంది తనకు అండగా నిలబడి సహకారం అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యాలయం పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి వేదిక కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆంజనేయులు నాయక్, బండ్ల మహేష్, వెంకటరత్నం, బత్తుల మహేష్, వై సురేష్ పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

భూతాప నివారణకు చర్యలు చేపట్టాలి

సిపిఎం పల్నాడు జిల్లా విస్తృత సమావేశంలో వి కృష్ణయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రపంచంలోని సంపన్న దేశాలు పేద దేశాలకు ఆర్థిక సహాయం చేసి భూతాప నివారణకు చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సిపిఎం పలనాడు జిల్లా విస్తృత సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎస్ ఆంజనేయ నాయక్ అధ్యక్షత వహించారు. కృష్ణయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా కొత్త ఉద్యోగాలు కల్పించకపోవడంతో 45 కోట్ల మంది నిరుద్యోగ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఒకే దేశం ఒకే చట్టం, ఒకే ఎన్నిక, ఒకే రిజిస్ట్రేషన్, ఒకే పన్ను చట్టాల ద్వారా మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని ఇది సరైనది కాదు అని అన్నారు. ఇటీవల అంగన్వాడీలు మున్సిపల్ వర్కర్స్ పోరాడి విజయం సాధించిన విధంగా రాష్ట్రంలో కార్మిక, కర్షక , నిరుద్యోగులందరూ పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని, 16న సమ్మె, బంద్ జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరించిన కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలతో ప్రజానీకమంతా తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ లో కార్మికులు కర్షకులు,వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసుల చేత దాడి చేపించి అరెస్టు చేయించడం దుర్మార్గమని దీనిని ఆయన తీవ్రంగా ఖండించారు,వెంటనే ఆశా వర్కర్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య, పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏవిఎన్ గోపాల్ రావు, అనుముల లక్ష్మేశ్వర్ రెడ్డి, వై రాధాకష్ణ,జి రవిబాబు కమిటీ సభ్యులు గుంటుపల్లి బాలకష్ణ, గుంటూరు మల్లేశ్వరి, పెండ్యాల మహేష్, హనుమంతు రెడ్డి, పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, నాయకులు గద్దె ఉమాశ్రీ, కట్టా శివ దుర్గారావు, పొట్టి సూర్యప్రకాశరావు, అనంత వెంకటనారాయణ,జి .పిచ్చారావు పాల్గొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురు వారం చలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో సిఐటియు,ఆశ వర్కర్ల కార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి చర్యలు వలన ప్రభుత్వం ఉద్యమాల్ని ఆపలేరని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. అరెస్టైన వారిలో ఆశ వర్కర్స్ యూని యన్ నాయకులు టి.అక్కమ్మ ఉన్నారు.

తిరుమల కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట స్థానిక జొన్నలగడ్డ లో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. వై.వి నారాయణ ప్రారంభించారు. 150 మందికి పైగా విద్యార్థులు రక్తనా కార్యక్రమంలో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు , కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రావెల సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి.హనుమంతరావు,కె. కాంతి కుమార్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం నిర్వహించారు.

మాట్లాడుతున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు

మెగా డీఎస్సీ కోసం నరసరావుపేటలో నేడు శాంతియుత ధర్నా

డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కమిటీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దగా డిఎస్సి కాదు మెగా డీఎస్సీ కావాలని విద్యార్థి యువజన సంఘాలు, డిఎస్సి అభ్యర్థులు నిరుద్యోగులతో కలిసి డివైఎఫ్ఐ, ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నేడు గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్ లో జరగనున్న శాంతియుత ధర్నా జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు అన్నారు.పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆంజనేయరాజు మాట్లాడుతూ పాదయాత్రలో ప్రతి ఏడాది డీఎస్సీ విడుదల చేస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్ల తర్వాత కేవలం 6100 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి యువతను ఘోరంగా అవమానించడంతో పాటు మోసం చేశారన్నారు. మొదటినుండి డివైఎఫ్ఐరాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ కొరకు అనేక ఆందోళనలను చేసిందని గుర్తు చేశారు. నిరుద్యోగులను మోసం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి సిద్ధమయ్యారని, వైసీపీ ప్రభుత్వం నిర్వహించేది మెగా డీఎస్సీ కాదని దగా డీఎస్సీ అని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగం 11 శాతం ఉంటే ఆంధ్ర రాష్ట్రంలో మాత్రం 24 శాతం ఉందని యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్ గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో లక్షల్లో ఉన్న అభ్యర్థులు ర. లక్షలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్న యువతకు ఈ దగా డీఎస్సీ నోటిఫికేషన్ ఆగ్రహం కలిగించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 25 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన దగా డిఎస్సి కి వ్యతిరేకంగా నరసరావుపేట గాంధీ పార్క్ ధర్నా చౌక్ లో జరిగే శాంతియుత ధర్నా ధర్నాలో డీఎస్సీ అభ్యర్థులు నిరుద్యోగులు యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ధర్నాకు జిల్లాలోని రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాల మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కోట సాయి కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తులసి, జిల్లా సహాయ కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఇక్లాస్ పాల్గొన్నారు.

డీఈఓ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటి

నూతన డీఈఓను కలిసిన యుటిఎఫ్ ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎం వెంకటేశ్వర్లును గురువారం యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. వెంకటేశ్వర్లు పదోన్నతిపై జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. విద్య పరంగా వెనుకబడిన పల్నాడు జిల్లాలో విద్యా రంగం బలోపేతానికి యుటిఎఫ్ చేస్తున్న కృషికి అధికారులు సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన కె.శామ్యూల్ కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారథి, సహాధ్యక్షులు ఎం. మోహన్ రావు, ఏ. బాగేశ్వరి దేవి యుటిఎఫ్ నాయకులు వై.శ్రీనివాసరావు,ఎం. సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు

ప్రజాశక్తి- యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ నెల 10, 11 తేదీల్లో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు నిర్వహిస్తున్నట్టు జనవిజ్ఞాన వేదిక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రారామారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు తెలిపారు ఇందులో భాగంగా కొండవీడు ఉత్సవాలలో విద్యార్థులు పాల్గొంటారన్నారు. అలాగే, జనవిజ్ఞాన వేదిక కళా యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. 10వ తేదీ ఉదయం య డ్లపాడు నారాయణ స్కూల్లో అంతరిక్ష పరిశోధన కేంద్రం వారి బస్సులో విజ్ఞాన ప్రదర్శనతో పాటు శాస్త్రవేత్తలు పాల్గొం టారన్నారు. సాయంత్రం 2 గంటల నుండి సాధినేని చౌద రయ్య స్కూల్ ప్రాంగణంలో ఇస్రో వారి బస్సు విజ్ఞాన యాత్ర ఉంటుందన్నారు. ఈ రెండు విజ్ఞాన ప్రదర్శనల్లో విద్యార్థులు పాల్గొనవచ్చని, ఇవి పూర్తిగా ఉచితం అని అన్నారు. వివ రాలకు దార్ల బుజ్జిబాబు 9290504570, కల్లి శ్రీనివాసరెడ్డి 73829 73474 నంబర్లలో సంప్రదించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ఎస్. నాగేశ్వరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వ ట్ట ణ ం లో ని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఒకేషనల్ కోర్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండడం ప్రతి ఒక్క విద్యార్థికి అవసరమని ప్రధానోపాధ్యాయురాలు ఎల్.ధనలక్ష్మి అన్నారు. విద్యార్థులు గురువారం పాఠశాల నుండి ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం చేపట్టారు. ఒకేషనల్ కోర్స్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ ట్రేడ్ శిక్షణలో భాగంగా 132 కెవి కొండమోడు దగ్గరలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సందర్శించారు.

ఎన్నికల సిబ్బంది వివరాలు నమోదు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : రానున్న సార్వత్రిక ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన పోర్టల్‌లో ఫిబ్రవరి 10వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో పోలింగ్ పర్సనల్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్‌లో ఉద్యోగుల వివరాల నమోదుపై అవగాహన కోసం జిల్లా అధికారులకు(డీడీవో) నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయింపు కోసం జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగుల వివరాలను పోలింగ్ పర్సన్స్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్‌లో తప్పనసరిగా నమోదు చేయాలన్నారు. దీని కోసం కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. పోర్టల్ లో ఉద్యోగుల వివరాలు నమోదు చేసే విధానాన్ని జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి బిమల్‌కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డీడీవోలకి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్దిరోజా, జిల్లా విద్యా శాఖ అధికారిణి శైలజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

బిజెపికి అమ్ముడు పోయిన వైసిపి, టిడిపి

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా : రచ్చబండలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

రచ్చబండలో ప్రజల సమస్యలను వింటున్న వైయస్ షర్మిల తదితరులు

ప్రజాశక్తి తెనాలి

వైసిపి, టిడిపి రెండూ పార్టీలు కేంద్రంలోని బిజెపి సర్కారుకు అమ్ముడుపోయినవేనని, ఏనాడు రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై పోరాటం చేసిన దాఖలాలు లేవని ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీని నమ్మండి.. రాజన్న బిడ్డగా హామీ ఇస్తున్నా.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం కొలకలూరు గ్రామంలో తొలి రచ్చబండ కార్యక్రమంలో ఆమె గురువారం పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ చందు సాంబశివుడు అధ్యక్షతన జరిగిన రచ్చబండలో తొలుత ఆమె ప్రజా సమస్యలను విన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పూర్తిగా న్యాయవిరుద్ధమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు మందలపు వేణుగోపాలరావు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ట్రిబ్యునల్ విచక్షణ మేరకే నిర్ణయాలు ఉంటాయని సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని చెప్పారు. తీర్పుపై హైకోర్టులో మినహా అప్పీల్ కి వెళ్లే అవకాశం లేదన్నారు. దీనిపై పూర్తిగా అధ్యయనం చేసి పేదలు నష్టపోకుండా కార్యాచరణ రూపొందించి ఉద్యమించాలని షర్మిలను కోరారు. ఈ మేరకు వినతి పత్రం కూడా సమర్పించారు. పలు సమస్యపై పలువురు ఆమె దృష్టికి తెచ్చారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగానికి నేటికీ పరిహారం అందలేదని, గతేడాది రబీలో నష్టపోయిన జొన్న మొక్కజొన్న రైతులకు కూడా నేటికీ పరిహారం ప్రభుత్వం ఇవ్వలేదని పలువురు కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రచ్చబండలో విన్న సమస్యలపై షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యపాన నిషేధానికి ప్రభుత్వం హామీ ఇచ్చి, దానిని విస్మరించిందని, మద్యం ఏరులై పారుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. పేదల జీవితాలు చిన్నాభిన్నమవుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. మద్యం వ్యాపారంలో ప్రభుత్వం నిర్దేశించిన బ్రాండ్లను మాత్రమే కొనుగోలు చేయాలని, అది కూడా నగదు రూపంలోనేనని ప్రభుత్వం చెప్పడం కేవలం ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే అన్నారు. వైసీపీ ప్రభుత్వం కన్ను ఇప్పుడు పేదల భూములపై పడిందని, వాటిని కబ్జా చేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ దొడ్డి దారిన ప్రవేశపెట్టిందని ధ్వజమెత్తారు. ఆ యాక్ట్ రద్దు చేయాలని న్యాయవాదులు చేస్తున్న పోరాటం వారి స్వప్రయోజనాల కోసం కాదని, కేవలం పేదల భూమికి రక్షణ కోసమేనని ప్రజలు గమనించాలన్నారు. ఓవైపు నిరుద్యోగం పెరుగిందని, హోదా లేని కారణంగా పరిశ్రమలు కూడా రావడం లేదని, మరోవైపు రాజధాని అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటి ఫలితంగా యువత నిరుద్యోగం బారిన పడుతోందని చెప్పారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు ఉండగా మెగా డీఎస్సీ అంటూ దగా డిఎస్సి ప్రకటించి నిరుద్యోగులను మరోసారి మోసం చేసేందుకు జగన్ ప్రభుత్వం తెరతీసిందన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు డీఎస్సీలో ఏడు వేల పోస్టులను ప్రకటిస్తే, దానిని అవహేళనగా మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే 25 వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆ హామీని విస్మరించి ఇప్పుడు కేవలం ఆరువేల పోస్టులతో దగా డిఎస్సి ప్రకటించి నిరుద్యోగులను మోసం చేస్తున్నా రన్నారు. ఇలాంటి పరిణామాలు అన్నిటిని ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా పైనే తొలి సంతకం చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ను విశ్వసించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఆమె వెంట ఎఐసిసి నాయకులు కొప్పుల రాజు, షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యులు జేడీ శీలం, మాజీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కనుమూరి బాపిరాజు, కారుమంచి రమాదేవి, పి నాగ సూర్య శశిధరరావు, దారా రామకృష్ణ, మల్లవరపు ప్రసాద్, బుల్లియ్య, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.


ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై వినతి పత్రం ఇస్తున్న వేణుగోపాలరావు

సి.ఎ.ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో చైర్మన్ అన్నా నందకిషోర్

ప్రజాశక్తి-గుంటూరు

ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా బుధవారం ప్రకటించిన సిఎ ఫౌండేషన్ ఫలితాలలో శ్రీమేధ విద్యార్థులు ఆలిండియా టాప్ మార్కులతోపాటు, అత్యధిక పాస్ పర్సంటేజి సాధించారని సంస్థ చైర్మన్ సిఎ అన్నా నందకిషోర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమేధ విద్యార్థులు 400 మార్కులకుగాను కె.సాయి 311, చావి నహర్ 299, కె.యోగితరెడ్డి 285, యు.సాయివికాస్ 279, నిర్భయజైన్ 268, ఎ.కీర్తిక 267, ఆలివ్ గ్లోరియాన 261 మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ మార్కుల సాధనలో శ్రీమేధ అధ్యాపక, అధ్యాపకేతర బృందం సహకారం ఎంతగానో ఉందన్నారు. సిఎ ఫౌండేషన్ ఉత్తీర్ణులైన వారికి సిఎ ఇంటర్ క్లాసులు, అలాగే ఉత్తీర్ణులు కాని వారికి సిఎ ఫౌండేషన్ క్లాసులు ఈనెల 12 నుండి ప్రారంభం అవుతాయన్నారు. ఈ సందర్భంగా టాపర్లను అన్నా నందకిషోర్, డైరెక్టర్ లక్ష్మీ, అధ్యాపకులు అభినందించారు.

సమస్యల పరిష్కారంలో జాప్యం నివారించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని పాఠశాల విద్య గుంటూరు ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డిని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ కోరారు. నూతన ఆర్‌జెడిగా బాధ్యతలు స్వీకరించిన లింగేశ్వరరెడ్డిని యుటిఎఫ్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ అందజేశారు. మున్సిపల్ టీచర్ల రిటైర్మెంట్ నోటీసులు ఇవ్వాలని, ఎఫ్ఎసి నియామకాల్లో నిబంధనలు పాటించాలని కోరారు. ఆర్‌జెడిని కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎఎల్.శివపార్వతి, కోశాధికారి ఎండి.దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందు, కె.కేదార్‌నాథ్, జి.వి.ధనలక్ష్మి, అడవి శ్రీనివాసరావు తదితరులున్నారు.

నూతన ఆర్‌జెడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు : అకాల వర్షాల వల్ల, కరువు కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం, ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ అకాల వర్షాలు, కరువు కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకూ రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేయాలని, సాగు చేస్తున్న రైతు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. కరువు, తుపాను, చీడపీడల వల్ల నష్టపోయిన రైతు, కౌలు రైతులకు తక్షణం ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా పరిహారం చెల్లించాలని అన్నారు. నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పశ్చల శివాజీ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు విఠల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నాయకులు మేడా హనుమంతరావు, పుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు

ఎఎన్‌యులో పలువురికి పదోన్నతులు

ప్రజాశక్తి ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల్లో పలువురు ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు గురువారం ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ రికార్డు అసి స్టెంట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ హోదాను కల్పిస్తూ పదోన్నతుల ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యోగులు బాధ్యతయుత విధుల్లో ఉన్నారని విద్యార్థులకు అందించే మెరుగైన సేవలే ఆయా ఉద్యోగులను, విశ్వవిద్యాలయ అభివృద్ధిని కొనసాగిస్తాయని పేర్కొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్

శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-తాడేపల్లి

సిఎం వైఎస్ జగన్ నివాసం ఉంటున్న తాడేపల్లిలోని పరిసర ప్రాంతాలతో పాటు బకింగ్ హామ్ కాలువలో గురువారం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఎంటిఎంసి కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సమీపంలో ఉన్న వంతెన ఇరువైపులా పేరుకుపోయిన వ్యర్థాలకు తొలగించారు. బ్లీచింగ్ చల్లి ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. అనంతరం అమరారెడ్డినగర్, కొత్తూరు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఇళ్లల్లో వ్యర్థాలను కాలువల్లో వేయొద్దని సూచించారు. బకింగ్ హామ్ కాలువలోకి మురుగునీటితో పాటు వ్యర్థాలను తరలించొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం తాడేపల్లిలో జరుగుతున్న కులగణన సర్వే, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్‌లకు సంబంధించి సచివాలయ సిబ్బందితో కలిసి వార్డుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, డిఇ ఎస్ కృష్ణారెడ్డి, ఆర్ఒ మురళీ పాల్గొన్నారు.

ఉండవల్లి సెంటర్‌లో సినిమా సందడి

ప్రజాశక్తి-తాడేపల్లి

గురువారం విడుదలైన యాత్ర 2 సినిమా సందడి ఉండవల్లి సెంటర్‌లో నెలకొంది. ఈ సందర్భంగా వైసిపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామకృష్ణ థియేటర్ వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డేవిడ్‌రాజుతో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా మిషన్‌లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

80 మందికి కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తిమంగళగిరి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలాల్లో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 44వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 80 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, ట్రైనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

కృష్ణవేణి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధిలోని కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన ఐనస్ టెక్నాలజీస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థినిలు కొలువులు సాధించారని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదట వ్రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహించగా ప్రతిభ చాటిని 12 మంది విద్యార్థినిలను ఎంపిక చేశారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిలకు 3 నెలలు ఉచిత శిక్షణ అనంతరం వార్షిక వేతనం రూ 4 లక్షలకు పైగా చెల్లించనున్నట్లు కంపెనీ హెచ్. ఆర్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభ్యంతర సభలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను కళాశాల చైర్మెన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు అభినందించారు. ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపక బందం చెయ్ నాణ్యమైన బోధన ప్రమాణాలు పాటించడం వలన తమ కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీలలో కొలువులు సాధించడానికి కారణమన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు, ప్లేసెమెంట్ ఆఫీసర్ రవిశంకర్ అభినందించారు.

యడ్లపాడుకు చేరుకున్న రజకుల పాదయాత్ర

ప్రజాశక్తి- యడ్లపాడు

రజకుల ఎస్సీ వర్గ సాధన ఎజెండా లక్ష్యంగా తిరుపతి నుంచి విజయవాడ ఇంద్రకీలాది వరకు ఆ సంఘం చేపట్టిన పాదయాత్ర గురువారం యడ్లపాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక రజకసంఘం నాయకులు పాదయాత్ర బృందాన్ని స్వాగతించారు. ఈ సందర్భంగా నేషనల్ దోభి మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడు అన్నవరపు నాగమల్లేశ్వంరావు మాట్లాడుతూ రజకులను ఎస్సీ కేటగిరీలో చేర్చాలని, ప్రతిగ్రామంలో దోభి ఘాట్లను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈపాదయాత్ర చేస్తున్నట్లు చెప్పారు.



కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రజల ఆస్తులకు రక్షణ లేని భూ యాజమాన్య హక్కు చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని న్యాయవాది పూజల వెంకట కోటయ్య డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి మూడవ రోజుకు చేరాయి.

ఆడుదాం ఆంధ్రా.. విశాఖకు పల్నాడు క్రీడాకారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయిలో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడలలో పల్నాడు జిల్లా నుండి పాల్గొనే టీములను జిల్లా జాయింట్ కలెక్టర్ - ఆడుదాం ఆంధ్ర నోడల్ అధికారి ఏ. శ్యాం ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ అభినందించారు. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణం నుండి పల్నాడు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా విశాఖపట్నం వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన 5 ఆటలకు సంబంధించి 10 టీము లను విశాఖపట్నం పంపినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనపర చాలని పల్నాడు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. వాలీబాల్ కోచ్ శ్రీనివాస్ యాదవ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

జెండా ఊపి బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్

'ఆసర' చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ ,చట్టసభలలో అవకాశం కల్పించడంతోపాటు సంక్షేమ పథకాల ద్వారా వారి ఆర్థిక పురోగతిని పెంపొందించడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వైయస్సార్ ఆసరా చెక్కులను డ్వాక్రా మహిళలకు ఎమ్మెల్యే బొల్లా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా సుమారు 25 కోట్ల రూపాయలను ఆసరా పథకం ద్వారా ప్రభుత్వం అందజేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి దిలీప్ కుమార్, ఎంపీడీవో ఏవి రంగనాయకులు, వైసిపి మండల కన్వీనర్ కోపెల దేవరాజు,ఈపూరు సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట రాధాకష్ణ,వ్యాపారవేత్త బొల్లా రమేష్,శాఖమూరి బుచ్చయ్య,గోనుగుంట్ల వెంకట హనుమయ్య,గోలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ఆక్రమించి అడ్డంగా కట్టిన గోడను తొలగించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ (విడదల రజని మామ) రోడ్డును ఆక్రమించి అడ్డంగా కట్టిన గోడను వెంటనే తొలగించి చిలక లూరిపేట పసుమర్తి పోవు రహదారికి ఆ టంకాలు లేకుండా చేయాలని 15 అవార్డు వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు అన్నారు. స్థానిక అడ్డరోడ్డు వద్ద గల తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు బ్రిడ్జిపక్క నుంచి నేరుగా పసు మర్రు పోవడానికి కొన్ని వందల సంవత్స రాల నుంచి ఉన్న రోడ్డుని ఆక్రమించుకుని దానికి అడ్డంగా గోడను కట్టడమే కాక ఆ ప్రక్క నుంచి పోవు మార్గాన్ని కూడా మూసి వేయడాన్ని విమర్శించారు. అంతే కాక పసుమరు గ్రామ ప్రజల,అక్కడ ప్లాటు వారి వద్ద నుంచి కోటి రూపా యలు డిమాండ్ చేశా రన్నారు. ఇప్పటికైనా నిజానిజాలను తెలుసుకొనిఆ గోడను తొలగించి రహదారి కి అడ్డంకులు లేకుండా చేయాలన్నారు. లేకుంటే త్వరలో ఆ గోడ వద్ద వంద మంది పసుమర్తి గ్రామ వాసులతో ధర్నా చేస్తామన్నారు.

గుంటూరులో ఉంటున్న చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడుదల రజిని ఇంటి వద్ద ధర్నా చేస్తామని, అప్పటికీ మారక పోతే పసుమర్తి నుంచి కాలి నడకన ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి నివాస ముంటున్న తాడే పల్లి వరకు నడుస్తూ ప్రజలకు పసుమర్రు గ్రామవాసులకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ పాదయాత్ర చేస్తామని అన్నారు.

మాట్లాడుతున్న వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు

గొల్లపూడి శ్రీనివాసరావును పరామర్శిస్తున్న జివి ఆంజనేయులు, అరవిందబాబు తదితరులు

దాడి చేసిన వారిని అరెస్టు చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త, వైసీపీ దాడిలో గాయపడి నరసరావుపేటలోని అమూల్య నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్త గొల్లపూడి శ్రీనివాసరావును టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆంజనేయులు, అరవిందబాబు మాట్లాడుతూ దాడి జరిగి 24 గంటలు అవుతున్నా నిందితుల పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రధాన నిందుతులు బయట తిరుగుతున్నారని ఆరోపించారు. తక్ష ణమే దాడిలో పాల్గొన్న అందరు నిందుతులను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రునికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు కొల్లి బ్రహ్మయ్య,మాబు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

బడిబయట ఉన్న పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయటమే కాకుండా వారిచేత మింగించాలని డాక్టర్ కవిత ఆశా కార్యకర్తలను ఆదేశించారు. సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ పై ఆశా కార్యకర్తలకు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కవిత మాట్లాడుతూ సత్తెనపల్లి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నివారణ మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

పోలింగ్ కేంద్రాల్లో ఆర్డీఓ పరిశీలన

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సత్తెనపల్లి ఆర్డీఓ వి.మురళీ కష్ణ సెక్టార్ అధికారులను ఆదేశించారు. సత్తెనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సెక్టార్ ఆఫీసర్స్ తో ఆర్డీఓ గురువారం సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ర్యాంప్ తదితరు సదుపాయాలను తనిఖీ చేసి రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆర్డీఓ ఆదేశించారు. సెక్టార్ అధికారుల విధులు, బాధ్యతలపై వారికి అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సత్తెనపల్లి తహశీల్దార్ సిహెచ్ ఉషా, మున్సిపల్ కమిషనర్ కె.షమీ పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీఓ మురళీకృష్ణ

దొంగ ఓట్లు నమోదుపై చర్యలు తీసుకోండి

పెదకూరపాడు ఈఆర్ఓకు టిడిపి నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-బెల్లంకొండ

అర్హత లేని వారి పేర్లతో అధికార పార్టీ దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బెల్లంకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు, పెదకూరపాడు ఎన్నికల అధికారి ఈఆర్ఓ డి.నాగజ్యోతికి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా అధికార పార్టీ కొంతమంది తెలుగుదేశం జనసేన పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించే ప్రక్రియ చేస్తున్నారని నియోజకవర్గ లో ప్రత్యేకంగా ఒక కంప్యూటర్ ని పెట్టుకొని వైసిపి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సాక్షాత్తు ఎక్కడో 6, 7,8,9 చదువుకునే చిన్న పిల్లల ఆధార్ కార్డులో పేర్లు సైతం అడ్రస్లు వారి యొక్క వయసుని మార్చి ఓట్లు నమోదు చేయడం ఎంతో సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఆయా ఫిర్యాదులపై చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బెల్లంకొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు రామకృష్ణ, బెల్లంకొండ సర్పంచ్ గడ్డిపర్తి జ్యోతి, సముద్రం విర్ల వీరాంజి పాల్గొన్నారు.

'ఓట్ ఫర్ ఓపిఎస్' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దాచేపల్లి

మండలంలోని దాచేపల్లి యుటిఎఫ్ ఆఫీసు లోని ఓట్ ఫర్ ఓ పి ఎస్ వాల్ పోస్టులు ఆవిష్క రిం చారు. ఈపీఎఫ్ నాయకులు మాటాడుతూ వచ్చే ఎన్నికల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వారికే ఉద్యోగుల ఉపాధ్యాయులుఓట్లు వేస్తారని తెలిపారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు తమదైన దిశగా ఆలోచించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి నాగేశ్వరరావు, యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు అని శేషయ్య, మండల అధ్యక్షులు పి రాజారావు, అదనపు ప్రధాన కార్యదర్శి శాంతారావు,జాన్ బాషా ,మోజేషు, సుధాకర్ రెడ్డి, ఏడుకొండలు, జి.శ్రీనివాసరావు, మదన్మోహన్, సిపిఎస్ కమిటీ సాగర్‌బాబు, వెంకటేశ్వరరావు,వేణుగోపాలరావు, రమేష్ పాల్గొన్నారు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి మంగళగిరి

యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవు తుందని జెఐహెచ్ పట్టణ ఉద్యమ కార్యదర్శి ఎండీ యూసుఫ్ పేర్కొన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించి ఉత్తమ సమాజాన్ని నిర్మాలిం చేందుకు జమాతె ఇస్లామి హింద్ 18వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టింది. దానిలో భాగంగా గురు వారం నగరంలోని జెఐహెచ్ కార్యాలయంలో ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నస్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎండీ యూసుఫ్ మాట్లాడుతూ యువత మత్తు మందు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకోవడంతో పాటు భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. యువతరం భావి భారత భవిష్యత్తు అని, కావున ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎండీ అజీమ్ మాట్లాడుతూ యువత వెన్నుముక లాంటి వారు కావున పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించా లన్నారు. బాబా వలి మాట్లాడుతూ ప్రభుత్వం మత్తు పదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్ ఛార్జి కరిముల్లా మాట్లాడుతూ యువత ఉన్నతమైన జీవితం కొరకు కలలు కంటూ దేశ అభివద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెఐహెచ్ సభ్యులు సుభాన్, దౌలా, ఐవైఎం కమిటీ బాధ్యులు జాకిర్, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వల్లో వ్యర్థాలు తొలగించాలి

ప్రజాశక్తి తెనాలి

తాగు, సాగునీటి అవసరాలకు ఉపయోగించే కాలువ లలో వేస్తున్న వ్యర్థాలను నియంత్రించాలని పట్టణ పరిసర ప్రాంత అభివద్ధి సంఘం అధ్యక్షులు దర్శి శివ కోటేశ్వరరావు అన్నారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం కబేళా వంతెన నుంచి మార్కెట్ వంతెన వరకు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు, పడమర, నిజాంపట్నం కాలువల ద్వారా ప్రవహించే నీరు దిగువ ప్రాంతాల వారికి తాగునీటికి కూడా ఉపయోగపడ తాయన్నారు. దాదాపు 100 చెరువులు దిగువ ప్రాంతాలలో ఉన్నాయన్నారు. వ్యర్థాల ద్వారా నీరు కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కబేళా ప్రాంతంలో జంతువులను వధించి వాటి వ్యర్థాలను కాలువలో వేస్తున్నారని, అలానే మార్కెట్ వంతెన, కొత్త వంతెన సమీ పంలో కూడా వ్యర్థాలు మేట వేస్తున్నారు. తక్షణమే వాటిని

కాల్వలో వ్యర్థాలు

తొలగించేందుకు, అదేవిధంగా నియంత్రించేందుకు మున్సి పల్, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆర్ఎస్ శంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, ఎన్ కమల్ కుమార్, వి పేరి రెడ్డి, కె.అబ్రహం లింకన్, సిహెచ్ శివరామయ్య, ఎస్ రాజేష్, చింపయ్య పాల్గొన్నారు.

మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నారు

మెప్మా విభాగంలో ఆ ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయాలి

ఎమ్మార్పీఎస్ అమరావతి మహిళా కార్యదర్శి మిట్టా నిర్మల డిమాండ్

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా ఉద్యోగుల పనితీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. తాడేపల్లి లోని కార్పొరేషన్ కార్యాలయంలో మెప్మా విభాగంలో పనిచేసే సిటీ మిషన్ మేనేజర్ నాగేంద్రం, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాజు లు మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నారని మిట్ట నిర్మల ఆరోపించారు. ఈ మేరకు మంగళగిరి నగరంలోని ప్రెస్ క్లబ్ భవన్‌లో గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళల ప్రయోజనార్థం అమలు చేసే పథకాలకు సంబంధించి సమాచారం తెలుసుకునేందుకు తాము మెప్మా విభాగానికి వెళ్లిన సందర్భంలో నాగేంద్రం, రాజులు తమ పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఇప్పటికే ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డిని కలిసి పలుమార్లు

వినతిపత్రం అందజేసి కోరినప్పటికీ ఫలితం లేదని అన్నారు. గుంటూరులోని మెప్మా పీడీ వెంకటనారాయణ మెప్మా ఎండి విజయలక్ష్మి ల దృష్టికి కూడా తీసుకు వెళ్ళామని అయినప్పటికీ ఏ మాత్రం చర్యలు తీసుకోలేదని అన్నారు. సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరి స్తున్న మెప్మా ఉద్యోగులపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్సీ మహిళా సంఘం నాయకులు రాణి, దుర్గా,సిరి,ఎస్తేరు, బుజ్జమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ దంపతులకు టిడిపి వితరణ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధి లోని చిర్రా వూరు గ్రామంలో ఆరోగ్యం సరిగా లేని వృద్ధ దంపతులకు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో 50 కేజీల బియ్యాన్ని, కొంత నగదును, శుక్రవారం టిడిపి గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు టిడిపి, జనసేన నాయకులతో కలిసి వద్ధ దంపతులకు అంద జేశారు. కార్య క్రమంలో చిరావూరు గ్రామ టిడిపి, జనసేన నాయకుల పాల్గొన్నారు.

మంగళగిరి కాంగ్రెస్ టిక్కెట్‌కు పున్నారావు దరఖాస్తు

ప్రజాశక్తి మంగళగిరి

విజయవాడ పీసీసీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్లో మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ బీసీ అభ్యర్థి అయిన తనకు కేటాయించాలని కోరుతూ నిడమర్రు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ కుర్రా పున్నారావు పార్టీ అధిష్టానానికి దరఖాస్తు అందజేశారు. పున్నారావు గతంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, నిడమర్రు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా పున్నారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు లక్ష పదివేల మంది బీసీ ఓటర్లు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్టు బీసీల కేటాయించా లన్నారు. మంగళగిరి నియోజకవర్గానికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఐదుసార్లు అసెంబ్లీ టిక్కెట్ బీసీలకు కేటాయిస్తే, నాలుగుసార్లు బీసీ అభ్యర్థులు గెలుపొందార న్నారు. కాంగ్రెస్ పార్టీ 2014, 2019 అసెంబ్లీ ఎన్నికలలో ఇతరులకు కేటాయించిందని, ఈసారి తిరిగి 2024 అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ టికెట్ బీసీలు కేటాయించా లన్నారు. బీసీలను గుర్తిస్తేనే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. త్వరలో పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలను కలిసి మంగళగిరి నియోజకవర్గానికి తమ అభ్యర్థత్వాన్ని పరిశీలించాలని కోరతామన్నారు. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలే హేమ సుందరరావు తదితరులు ఉన్నారు.

మోదీ విధానాల్ని వ్యతిరేకిస్తూ ఐఎఫ్‌టియు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో గురువారం గుంటూరు రైల్వే స్టేషన్ ప్రధాన గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.వి.కష్ణ, పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అదాని,

ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టియు నాయకులు

అంబాని వంటి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాన్ని 12గంటలకు పెంచి, 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ ఆస్థులైన రైల్వేలు, విమానయానం, ఓడరేవులు, రోడ్లు, బ్యాంకులు, బొగ్గు గనులను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం తాండవిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలు ప్రశ్నించే వీలు లేకుండా మతోన్మాద విధానాలతో ప్రజల మధ్య చీలికలు తెస్తుందని విమర్శించారు. మోడీ, జగన్‌కు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు టి.నాగేశ్వరరావు, నాయకులు సాయి, నల్లప్ప, ప్రకాష్, శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లాభాల పంట పండిస్తున్న క్యాబేజీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఎక్కువ శ్రమ, తక్కువ [illegible] చేతికందుతున్న క్యాబేజీ పంట వేయడానికి రైతులు ఆసక్తి చూపుతున్నారు. శీతాకాలంలో అధిక లాభాలను ఇచ్చే స్వల్పకాలిక పంటల్లో క్యాబేజీ ప్రధానమైనదని రైతులు తెలుపుతున్నారు. మండలంలో పెదపాలెం శృంగార పురం, పేరుకల

పెద్దపాలెం గ్రామ పరిధిలో కోత దశలో ఉన్న క్యాబేజీ

పూడి, మంచికలపూడి, కంఠంరాజుకొండూరు పరిధిలోని కరెంటు మోటార్లు ఉన్న మెట్ట భూముల్లో దాదాపు రెండు వందల ఎకరాల్లో క్యాబేజీ సాగు చేస్తున్నారు. సెప్టెంబర్, నవంబర్ నెలలో నాటినట్లయితే జనవరి ఫిబ్రవరి నెలలో పంట కోతకు వస్తుందని, విత్తనం కన్నా మొక్క నాటితే బాగా దిగుబడి వస్తుందని ఈ పంట పండిస్తున్న రైతులు తెలుపుతున్నారు. మొక్క రకాన్ని బట్టి, రవాఖా కర్చులు కలుపుకుని మొక్క దాదాపు రూ.3 ఖర్చు అవుతుందని, ఎకరాకు 15వేల నుండి 18వేల మొక్కలు నాటుతామని, బెంగుళూరు నుండి ఈ మొక్కలను దిగుమతి చేసుకుంటున్నట్లు రైతులు తెలిపారు. ఎకరాకు మొక్కల ఖర్చు రూ.52వేలు, కలుపుతీతలకు రూ.10వేలు, చీడపీడలకు రూ. 10వేలు కోత, రవాణా కూలీ దాదాపు అన్ని ఖర్చులు లక్ష వరకు అవుతాయని తెలిపారు. పంటకు చీడపీడలు సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, అవసరాన్ని బట్టి వారం నుండి 10 రోజులకు ఒకసారి చేను తడపాల్సి ఉంటుందన్నారు. పంట రకాన్ని బట్టి ఎకరాకు 20 నుండి 30టన్నుల దిగుబడి ఉంటుంది. ప్రస్తుతం కేజీ రూ.12 పలుకుందని, ప్రస్తుత ధరల ప్రకారం వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు రూ.3లక్షలు వస్తుందని రైతులు తెలుపుతున్నారు. ప్రస్తుతం అనుకూల వాతావరణంలో క్యాబేజీసాగు బాగుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్‌వి యోగా సేవా కేంద్రం వితరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

శ్రీ వెంకటేశ్వర యోగ సేవ సమితి నిర్వాహకులు సయ్యద్ అహ్మద్ హుస్సేన్ పుట్టిన రోజు సందర్భంగా తెనాలి పట్టణంలో పలు ఆశ్రమా ల్లో గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చారు. స్థానిక బుర్రిపాలెం రోడులోని శ్రీ మహాత్మాగాంధీ శాంతి వృద్ధాశ్రమం, నాజరుపేట మన ఇల్లు వృద్ధాశ్రమం, గాంధీనగర్ షిర్డీసాయి వద్ధాశ్రమంలో వంద మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కఠెవరం మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్వీ యోగా సేవాకేంద్రంలో సభ్యుల పుట్టినరోజు, పెళ్లిరోజు, తల్లితండ్రుల జ్ఞాపకాలను నెమరవేస్తూ ఇలాంటి వితరణ కార్యక్రమాలను నిర్వహించుకోవడం ముదావహమన్నారు. కార్యక్రమంలో ఎస్ వి యోగ సేవాకేంద్రం కన్వీనర్ ఎం రమణయ్య, గాంధీ ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగా చారి, కుర్రా శ్రీనివాసరావు, వై కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం చేస్తున్న సభ్యులు

జీవనోపాధికి పాడి పరిశ్రమ దోహదం

ప్రజాశక్తి - తుళ్లూరు

గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థికాభివృద్ధికి పాడి పరిశ్రమ దోహదపడుతుందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుకు గురై మృతి చెందిన వారి కుటుంబాలకు భువనేశ్వరి గురువారం రూ 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. నిజం గెలవాలి పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో మోరం సాంబశివరావు, రాయపూడిలో గోరగంటి మల్లిఖార్జునరావు, వెంకట పాలెంలో లంకా నరసింహారావు కుటుంబ సభ్యులకు ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున చెక్కులు అందించారు.అనంతరం వెంకటపాలెంలో పాడి రైతులతో సమావేశ మయ్యారు. మహిళలు పాడి పరిశ్రమ ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అమరావతి ఉద్యమం చేస్తున్న మహిళలను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ,మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్,అమరావతి జెఏసి నాయకులు పువ్వాడ సుధాకరరావు, బెల్లంకొండ నరసింహారావు, పులి చిన్నా, మూల్పూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడికొండ : మండలంలో బండారుపల్లి గ్రామానికి చెందిన తుమాటి బాలయ్య కుటుంబాన్ని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గురువారం పరామర్శించారు. రూ. మూడు లక్షల చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మానుకొండ రత్తయ్య వర్గం తెనాలి శ్రావణ్ కుమార్ వద్దు తెలుగుదేశం పార్టీ ముద్దు అంటూ శ్రావణ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పంచుమర్తి అనురాధ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించండి

ప్రజాశక్తి దుగ్గిరాల :కరెంటు బిల్లులు సకాలంలో కట్టకపోతే జరిమానాతో చెల్లించవలసి ఉంటుందని ట్రాన్స్కో ఏ ఈ, ఎం సత్యనారాయణ తెలిపారు. గత రెండు మూడు నెలల నుండి కరెంట్ బిల్లులు కట్టని వారి కరెంటు కలెక్షన్లను తొలగించే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. రెండు బృందాలుగా 50 కనెక్షన్లు తొలగించారు. తిరిగి శనివారం ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలో 200 కలెక్షన్లు బకాయిలు ఉన్నారని తెలిపారు. కరెంటు కనెక్షన్లు తొలగించడానికి వచ్చిన సందర్భంగా మరికొందరు వెంటనే కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జేఏవో డి రాంబాబు లైన్మెన్ నరేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు

ఆర్‌విఆర్ అండ్ జెసి అధ్యాపకుడికి పిహెచ్‌డి

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోపూరి శ్రీనివాసరావుకు విట్ ఏపీ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శ్రీనివాసరావుకు 'యాన్ ఆప్టిమల్ మల్టీ-అబ్జెక్టివ్ మెటీరియలైజ్డ్ వ్యూ సెలక్షన్ యూజింగ్ ఎన్సెబుల్ కాన్స్టెంట్ హ్యాండిలింగ్ అండ్ హైబ్రిడ్ ఆప్టిమైజేషన్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. విట్ ప్రొఫెసర్ అరవపల్లి రామసతీస్ పర్యవేక్షణలో శ్రీనివాసరావు పరిశోధన చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌డి కలిగిన స్టాఫ్ మొత్తం 137 మంది కళాశాలలో ఉన్నారని, పరిశోధనలను కళాశాల ప్రోత్సహిస్తుందని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. పోపూరి శ్రీనివాసరావును కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కొమ్మినేని రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎంవిపి చంద్రశేఖర్‌రావు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ రాజ్యలక్ష్మి

ఓటరు క్లెయిమ్‌లు నిశితంగా పరిశీలించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్ల డ్రాఫ్ట్‌రోల్ అనంతరం అందిన క్లెయిమ్స్‌ని బూత్ లెవల్ అధికారులు(బిఎల్‌ఓ) అత్యంత జాగ్రత్తగా పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ కె.రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. నగర కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో తూర్పు నియోజకవర్గ బిఎల్‌ఓలు, సూపర్వైజరీ అధికారులతో ఎన్నికల ఓటర్ల తుది జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం తుది జాబితా అనంతరం కూడా అనేక రకాల దరఖాస్తులు అందుతున్నాయని, ప్రతి దరఖాస్తుని బిఎల్‌ఓ నిశితంగా పరిశీలించి, రిమార్క్‌తో రిపోర్ట్ చేయాలని, ప్రతి రిపోర్ట్‌కి సూపర్వైజరీ అధికారులు సంతకం చేసి తదుపరి అనుమతుల కోసం ఏఈఆర్‌ఓకి పంపాలని స్పష్టం చేశారు. ప్రధానంగా నూతన ఓట్ల చేర్పులు, ఓట్ల తొలగింపు దరఖాస్తులు సూపర్వైజరి అధికారులు, ఏఈఆర్‌ఓలు నేరుగా పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కూడా పరిశీలించి అవసరమైన వాటికై ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని అన్నారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు డి.వెంకటలక్ష్మీ, ప్రదీప్‌కుమార్, సూపరింటెంట్లు సాంబశివరావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వెళుతున్న క్రీడాకారులతో జెసి రాజకుమారి, తదితరులు

రాష్ట్ర స్థాయి పోటీలకు 114 మంది క్రీడాకారులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయిలో వివిధ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను విశాఖపట్నంలో ఈనెల 9 నుండి 13వ తేదీ వరకూ జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించారు. స్థానిక బి.ఆర్.స్టేడియం వద్ద క్రీడాకారులను తీసుకెళుతున్న బస్సును జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ బాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబ్ క్రీడలలో మొదటి స్థానం సాధించిన 114 మంది పురుష, మహిళా క్రీడాకారులు, 20 మంది కోచ్‌లు/మేనేజర్లు విశాఖపట్నం వెళుతున్నారన్నారు. జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చూపి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్‌ల సర్వీసులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రవ్యాప్తంగా 1993 నవంబర్ 25వ తేదీకి ముందు విధులు నిర్వహిస్తున్న సుమారు 2931 మంది ఎన్ఎంఆర్‌ల సర్వీసును క్రమబద్ధీకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఫుల్‌టైం, పార్ట్ టైం, టైంస్కేల్ ఉద్యోగులు మున్సిపల్ పట్టణ అభివద్ధి శాఖలో 599, పంచాయతీ శాఖలో 493, జూనియర్ కళాశాలలో 2006, జల వనరుల శాఖ నందు 2002 , గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ నందు 157 మంది, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ నందు 93 మంది, గహ నిర్మాణ శాఖ 14 మంది, జిల్లా పరిషత్ హై స్కూల్స్ నందు 100 మంది, బిసి వెల్ఫేర్ నందు 76 మంది, పశుసంవర్ధక శాఖ నందు 73 మంది, వాణిజ్య పనుల శాఖ నందు 26 మంది, పట్టు పరిశ్రమల శాఖ నందు 55 మంది, మొత్తం 2586 మంది ఫుల్‌టైం ఉద్యోగులు, 345 మంది పార్ట్ టైం ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారిని అందర్నీ రెగ్యులర్ చేయాలని కోరారు. తెలంగాణాలో రెగ్యులర్ చేశారని, కావున ఏపిలోనూ చేయాలని కోరారు.

ప్రభుత్వ భూముల్లోని పేదల ఇళ్ళకు పట్టాలివ్వాలి

- జాయింట్ కలెక్టర్‌కు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపియం వినతి

ప్రజాశక్తి-గుంటూరు

జెసి రాజకుమారికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిపియం నాయకులు

ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. గురువారం ఈ మేరకు లక్ష్మణరావు, సిపియం నాయకులు జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాలలో అసైన్డ్ భూములు, రెవెన్యూ పోరంబోకు భూములు, కొండపోరంబోకు భూముల్లో గత అనేక సంవత్సరాల నుండి పేదలు ఇళ్ళు వేసుకుని నివాసముంటున్నారని, ఆయా కాలనీలకు రోడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించబడినదన్నారు. ప్రభుత్వం స్పందించి పేదలకు ఇళ్ళ పట్టాలివ్వాలని కోరారు. తాడేపల్లి పట్టణంలో మహానాడు, పట్టాభిరాములు కాలనీ, బర్మాసీతారామయ్య కాలనీ, గోరానగర్, నులకపేట, మత్యకారుల కాలనీలలో షుమారు 3వేల కుటుంబాలు నివాసముంటున్నాయన్నారు. గుంటూరు రూరల్ మండలం అడివి తక్కెళ్ళపాడు పరిధిలోని సుందరయ్య నగర్, తాడేపల్లి మండలం వడ్డేశ్వరం, మురుగుడు హనుమంతరావు కాలనీ, ఉండవల్లి, అంబేద్కర్‌నగర్, కుమ్మరిగుంట తదితర ప్రాంతాలలో పేదలు వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు వేసుకుని దీర్ఘకాలంగా నివాసముంటున్నరని వారికి పట్టాలివ్వాలని కోరారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో కొండ పోరంబోకు స్థలాలలో నివాసముంట న్నారని, వాటిని రెవెన్యూ పోరంబోకులుగా మార్చి పట్టాలివ్వాలని, జి.ఓ 388 ప్రకారం ఇళ్ళను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న కాలనీల వారికి ఇళ్ళ పట్టాలతోపాటు వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు పట్టాలివ్వాలని కోరారు. తాడేపల్లి పట్టణంలో రైల్వే స్థలాలలో నివాసమున్న పేదలను తొలిగించవద్దని కోరారు. గత 70 సంవత్సరాలుగా తాడేపల్లిలో రైల్వే స్థలాలలో 900 కుటుంబాల నిరుపేదలు ఇళ్ళు వేసుకుని నివశిస్తున్నారన్నారు. ఇటీవల రైల్వే అధికారులు వెంటనే ఇళ్ళను ఖాళీచేయాలని లేనిచో ఇళ్ళు తొలిగిస్తామని హెచ్చరించారని, పేదలు భయాందోళనలకు గురవుతున్నారని, అధికారులు జోక్యం చేసుకుని ఈ ప్రయత్నాన్ని నిలువరించాలని జాయింట్ కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జేసీ స్పందిస్తూ సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తామని, ఆదే విధంగా రైల్వే స్థలాలకి సబంధించి రైల్వే డి.ఆర్.ఎమ్‌కి తొలిగంచవద్దని లెటర్ వ్రాస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపియం నాయకులు బి.కొటేశ్వరి, ఎమ్.పకీరయ్య, ఎన్.శివాజి, దుర్గ్గారావు, వి.వెంకటేశ్వరరావు, కె.కరుణాకర్, ఎస్.గిరిజ, ఖాశింషహీద్, మస్తాన్‌వలి, ఆది నికల్సన్, జె.అజయ్ తదితరులు పాల్గొన్నవారు.

కొండవీడు పెస్ట్-2024 జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన కొండవీడు కోటను మరింత ప్రాచుర్యం లోకి తెచ్చి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు అందులో భాగంగా ఈనెల 10, 11 తేదీలలో ల కొండవీడు ఫెస్ట్- 2024ను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హెలికాప్టర్ రైడింగ్ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు హెలి రైడ్ 6-7 నిమిషాలకు ఒక్కో టికెట్ రూ.4,500 అని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు డి. రేవతి 94406 42122 నంబర్లలో సంప్రదించాలన్నారు. క్లాసిక్ మరియు వెస్ట్రన్ డాన్స్ లలో ప్రతిభ చాటిన వారికి ప్రథమ బహుమతి రూ. 15116 వేలు, ద్వితీయ బహుమతి రూ .10116 వేలు, తృతీయ బహుమతి రూ .5116 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. పారామోటరింగ్ టిక్కెట్ ధర రూ 2 వేలు, హాట్ ఎయిర్ బెలూన్ రూ. 500 ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. పారా మోటరింగ్‌కి సంబంధించి నెంబరు 98868 62985 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కొండవీడు ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని ప్రకటనలో తెలిపారు. సందర్భంగా కొండవీటి ఫెస్ట్ కి సంబంధించి పోస్టర్లను ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. గురువారం వరకు హెలికాప్టర్ రైడ్‌కు 100 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నట్లు వివరించారు.

ఎంపి ల్యాడ్స్‌తో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-పెదకాకాని

వాకింగ్ ట్రాక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

పెదకాకాని గ్రామంలో ఎంపీలాడ్స్ నిధులతో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సిపివో శేషశ్రీతో కలిసి, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి పార్లమెంట్ నిధులతో నిర్మించిన 'ఆళ్ళ దశరథ రామిరెడ్డి వాకింగ్ ట్రాక్' ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పెదకాకాని లో 25 ఎకరాల మంచి నీటి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ చేయుటకు ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.40 లక్షల వ్యయంతో 1.245 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్‌కు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే రూ..30లక్షలతో గైడ్‌వాల్‌ను, ఫెన్సింగ్‌ను పెయింటింగ్ పనులకు కేటాయించినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ సురేష్ జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. చెరువు కట్టను పటిష్టపరచి గైడ్ వాల్‌ను నిర్మించడం జరిగిందన్నారు. ఇంకా రూ.16 లక్షల పనులు పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. కార్యక్రమంలో ఎ.ఇ శివరామ కృష్ణ, పెదకాకాని తహశీల్దార్ రత్నం, ఎంపీడీవో మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పాఠశాల విద్య ఆర్‌జెడి

ప్రజాశక్తి-గుంటూరు

నూతన ఆర్‌జెడిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు

పాఠశాల విద్య గుంటూరు జోన్ ప్రాంతీయ సంచాలకులుగా నియమితులైన బి.లింగేశ్వరరెడ్డి గురువారం గుంటూరులోని ఆర్‌జెడి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా డిఇఒ పనిచేస్తూ పదోన్నతిపై ఆర్‌జెడిగా వచ్చారు. నంద్యాల జిల్లాకు చెందిన ఆయన 2008లో యలమంచిలి ఉప విద్యాశాఖ అధికారిగా మొదటి పోస్టింగ్ పొందారు. తర్వాత విజయనగరం డిప్యూటీ డిఇఒగా పనిచేశారు. 2017లో డిఇఒగా పదోన్నతి పొంది విశాఖ, శ్రీకాకుళం, అనకాపల్లి, విజయ నగరంలో పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఇప్పటి వరకూ ఆర్‌జెడిగా పనిచేసిన వి.ఎస్.సుబ్బారావు నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఇఒ పి.శైలజ, ఉర్దూ డిఐ ఎస్.కె.ఎండి ఖాసిం, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.తిరుమలేష్, గౌరవాధ్యక్షులు జె.సురేష్, రాష్ట్ర సహాధ్యక్షులు జి.శ్రీనివాసరావు, ఎంఇఒ డి.రోజ్‌ల్యాండ్, గుంటూరు జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు సెక్రెటరీ జి.లలిత్ ప్రసాద్, కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇప్పటి వరకూ పనిచేసిన ఆర్‌జెడి సుబ్బారావుకు వీడ్కోలు పలికారు.